మహిళా శిశు సంక్షేమశాఖ గెజిటెడ్ అధికారాల సంఘం ఉపాధ్యక్షురాలిగా సీడీపీవో నిర్మలాజ్యోతి

రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియామకపత్రం అందుకుంటున్న సీడీపీవో నిర్మలాజ్యోతి

పెనుబల్లి, డిసెంబర్ 29: తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ గెజిటెడ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కల్లూరు సీడీపీవో నిర్మలాజ్యోతి ఎంపిక య్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఆ శాఖ గెజిటెడ్ల సంఘం సమావేశం ఆదివారం నిర్వహించగా రాష్ట్రంలోని గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర టీఎన్‌జీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో ఉపాధ్యక్షురాలిగా పెరుమాళ్ల జ్యోతిని ఎంపిక చేస్తున్నట్లు ఏలూరి శ్రీనివాసరావు నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎంపిక కావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారులు, వివిధ సంఘాల బాధ్యులు ఆమెను అభినందించారు.

సైదేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కొండబాల కోటేశ్వరరావు

మధిర(చింతకాని), డిసెంబర్ 29: చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెంట్యాల సైదేశ్వరరావు ఇటీవల మృతిచెందాడు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, రామాలయం చైర్మన్ పెంట్యాల చలమయ్య, ప్రొద్దుటూరు ఎంపీటీసీ సభ్యురాలు పెంట్యాల భారతమ్మ, చింతకాని మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారపోగు వెంకటేశ్వర్లుకు నివాళి

బోనకల్లు, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నారపోగు వెంకటేశ్వర్లు శనివారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని మాజీ జడ్పీటీసీ బాణోతు కొండ, నాయకులు బీ.పీ.నాయక్ సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు తేళ్లూరి రమేష్, అన్నపాక ప్రసాద్, మంద హైమావతి, ఆంతోటి మాణిక్యమ్మ, మంద నాగరాజు, ఆంతోటి వెంకటేశ్వర్లు, గాలి రాముడు, అరుణ్, వేణు, భూక్యా రమేష్‌నాయక్, ఉప్పర శ్రీను, గుగులోతు కిశోర్, అశోక్, మంద నాగరాజు తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

మాట్లాడుతున్న శ్రీపాల్‌రెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29: రాష్ట్రవ్యాప్తంగా కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీపీఎఫ్, మెడికల్ బిల్లులను, విశ్రాంత ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్‌ను తక్షణమే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం ఖమ్మంలోని కార్యాలయంలో జరిగింది. పింగిలి మాట్లాడుతూ.. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చి, వారి సమ్మెను విరమింపజేయాలని కోరారు. నాయకులు రంగారావు, ప్రసాద్, విజయ అమృత్‌కుమార్, బ్రహ్మారెడ్డి, కట్టా శేఖర్‌రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

వైరాటౌన్, డిసెంబర్ 29: రక్తదానం ప్రాణదానంతో సమానమని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. శీతాకాలం సీజన్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా ఇబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, రవికుమార్, తిరుపతయ్య, మాదినేని నాగరాణి, జివి.రోహన్, రఘు, గుడిమెట్ల రాకేష్, బాలరాజు, ప్రశాంత్, మోదుగు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరేందర్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

మధిర, డిసెంబర్ 29: కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకచౌదరి చొరవతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మధిర రేణుకచౌదరి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు జవ్వాజి ఆనందరావు చెక్కులు అందజేశారు. కర్లపుడి అప్పారావు, దోర్నాల వెంకటరవి, ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, రావట్ల పుల్లాచారి, బాధ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి వర్గం ఎన్నిక

వైరాటౌన్, డిసెంబర్ 29: వైరాలో బోడేపూడి భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన సీపీఎం పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి వర్గం 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. డివిజన్ కార్యదర్శి వర్గంలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. డివిజన్ మహాసభ నిర్వహించిన సింగరాయ పాలెం గ్రామశాఖకు డివిజన్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వాలీబాల్ విజేతలుగా వరంగల్, నిజామాబాద్

ఖమ్మం జట్లకు మూడవ స్థానం
ముగిసిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

విన్నర్‌గా నిలిచిన వరంగల్ బాలుర జట్టు

ద్వితీయ స్థానంలో నిలిచిన నిజామాబాద్ బాలికల జట్టు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 29: సీఎం కప్ అండర్-17 రాష్ట్ర స్థాయి బాలబాలికల వాలీబాల్ పోటీలు ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ముగిశాయి. బాలుర విభాగంలో హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ జట్టు విన్నర్‌గా, మహబూబ్‌నగర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విన్నర్‌గా, మహబూబ్‌నగర్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాల బాలికల జట్లు మూడవ స్థానంతో సరిపెట్టుకున్నాయి. విన్నర్ జట్టుకు రూ.లక్ష, రన్నర్ జట్టుకు రూ.75 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50వేల పారితోషికంతోపాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతితో సంతాప దినాలు కొనసాగుతున్నందున బహుమతి ప్రదానం చేయలేదు. సంతాప దినాలు ముగిసిన తర్వాత తేదీని, వేదికను ప్రకటిస్తారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గజ్జెల రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ ఎంవీ హన్మంతరెడ్డి, డీఈవో సోమశేఖర శర్మ, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి, బీపీడీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరసింహ మూర్తి, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ క్రిస్టోఫర్‌బాబు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గోవిందరెడ్డి, సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల ఇన్‌చార్జ్ అక్బర్ అలీ పాల్గొన్నారు. పోటీల అనంతరం, సీనియర్ క్రీడాకారుడు నున్నా రమణ జ్ఞాపకార్థం బాల బాలికల విభాగాల్లో ఉత్తమ క్రీడాకారులు ఇద్దరికి రూ. 2వేలను ప్రోత్సాహకంగా అందించారు.

మధ్యాహ్న కార్మికుల బిల్లులు చెల్లించాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు తోట ఆంజనేయులు

కూసుమంచి, డిసెంబర్ 29: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, వారికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు డిమాండ్ చేశారు. కూసుమంచిలో ఆదివారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు బిల్లులు సక్రమంగా రావడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి వాటాలను జమ చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను తక్షణం ఇవ్వాలని, లేనిపక్షంలో వారితో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా కార్యదర్శి నమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం వండే వారికి ఇచ్చే జీతాలు చాలా తక్కువ.. అవి కూడా సక్రమంగా ఇవ్వలేక పోవడంతో మహిళలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. గాదె లక్ష్మీనారాయణ, గుండెపొంగు మల్లేశ్, నందిని, కృష్ణకుమారి, నాగమణి, శాంతమ్మ, కోటమ్మ, లక్ష్మీబాయి, ఖాసీం బీ, సుగుణ, వీరమ్మ, రేణుక పాల్గొన్నారు.

మూర్తిత్రయం ఆశయ సాధనకు కృషి చేయాలి

వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీలు

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 29: వేదాలు, ఉపనిషత్తులు, పురాణాల విలువలను మూర్తిత్రయం ఆచరించి చూపారని, సహనం, పవిత్రత, త్యాగం, వినయశీలత కలిగిన శ్రీరామకృష్ణ, శారదా మాత, వివేకానంద బోధనలు నేటి భక్తులకు స్ఫూర్తిదాయకమని విజయవాడ రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామివినిత్ చలానం దమహారాజ్ అన్నారు. రామకృష్ణ-వివేకానంద భావ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన 6వ భక్త సమ్మేళనం ఆదివారం ముగిసింది. తెలుగు రాష్ట్రాల నుంచి 15 మంది రామకృష్ణమఠం స్వామీజీలు, మాతాజీలు ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆలోచింపజేశాయి. అనంతరం సత్తుపల్లి పట్టణ శివారులో స్వామి వేకానంద ప్రాంగణంలో రూ.30 లక్షలతో నిర్మించిన హ్యూమన్ ఎక్స్‌లెన్స్ భవనాన్ని తెలుగు రాష్ట్రాలకు చెందిన రామకృష్ణ మిషన్ స్వామీజీలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు, భక్తులు, రామకృష్ణ మఠం నిర్వాహకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి


క్యాష్ అవార్డ్సు అందుకున్న మండల విద్యార్థులు

కొణిజర్ల, డిసెంబర్ 29: కురుమలు విద్యతో పాట, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో మెరిట్ విద్యార్థులకు క్యాష్ అవార్డ్సు ప్రధాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్కిల్, ఎడ్యుకేషన్ కమ్యునిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మల్లేశం పాల్గొని మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు. జిల్లా నుంచి ఎంపికైన 15 మంది మెరిట్ విద్యార్థులలో కొణిజర్ల గ్రామానికి చెందిన రొంటే నవ్య, చిన్నగోపతిలో బండారు త్రిష, లక్ష్మీచైతన్య, పగడాల కృష్ణ ప్రియ, ఝాన్సీ, లింగగూడెం గ్రామానికి చెందిన చింతల హారిక, కృష్ణవేణికు క్యాష్ అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్నంమల్లేశం, పగడాల మధు, బండారు కృష్ణ, గోవర్ధన్, రొంటే ఆదినారాయణ, చింతల వెంకటేశ్వర్లు, సవళ్ల ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రపంచ 6వ మహాసభల్లో మండలవాసి

పెనుబల్లి, డిసెంబర్ 29: అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో పెనుబల్లి మండలం రంగారావుబంజరకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు గోపిశెట్టి వెంకటేశ్వరరావు ఆహ్వానం దక్కింది. విజయవాడలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ సభలకు ఆయన ఆదివారం హాజరయ్యారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న హాజరుకాగా తెలంగాణ నుంచి హాజరైన మేధావులను అభినందించారని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుడు బుచ్చయ్యకు సత్కారం

మధిర రూరల్, డిసెంబర్ 29: మండలంలోని కృష్ణాపురం సాంఘీక సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న రచయిత, ఉపాధ్యాయుడు రావిరాల బుచ్చయ్యకు పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆరో వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విశిష్ట పురస్కారంతో సత్కరించారు. సాహితీ వేదిక అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు హేమావతి, పద్మశ్రీ వనజీవి రామయ్య చేతుల మీదుగా బుచ్చయ్యను విశిష్ట పురస్కారం, శాలువ, మెమొంటో సర్టిఫికెట్‌తో సత్కరించారు. ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం తదితరులు బుచ్చయ్యను అభినందించారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

మధిర, డిసెంబర్ 29: నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర సీఐ డీ.మధు తెలిపారు. శనివారం మధిర సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ యుక్త వయస్సు పిల్లలకు, మైనర్లకు వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలన్నారు. 31న అర్ధరాత్రి ఒంటి గంట తరర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

చర్చి పాస్టర్లకు దుస్తులు అందజేత

ఎర్రుపాలెం, డిసెంబర్ 29: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రింగ్‌సెంటర్‌లో శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో కేపీఆర్. హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి మండలంలో ఉన్న 130 మంది చర్చి పాస్టర్లకు తన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం పాస్టర్లు పూర్ణచంద్రారెడ్డిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, మొగిలి అప్పారావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణ్‌రావు, కంచర్ల వెంకటనర్సయ్య, శీలం వెంకట్రామిరెడ్డి, దేవరకొండ శ్రీను, గుడేటి బాబురావు, ఆదాం, ఎలీషా, సామ్యూల్ పాల్గొన్నారు.

మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండాలి

కారేపల్లి, డిసెంబర్ 29: మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు గమిడి నరసింహారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల నివాసంలో ఆదివారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరుకాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. మరి కొద్ది రోజుల్లోనే పూర్తి స్థాయిలో మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం మండల కార్యదర్శి ముత్యాల సురేష్ పటేల్, కోశాధికారి వాకాటి సురేష్, కమిటీ సభ్యులు పొట్లకాయల రమేష్, తేళ్ల శ్రీనివాసరావు, కప్పెర రంగారావు, కావేటి నాగేశ్వరరావు, వరహరావు పాల్గొన్నారు.

దాడికి యత్నించారని ఫిర్యాదు

కొణిజర్ల, డిసెంబర్ 29: తమపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారని ఖమ్మం పట్టణానికి చెందిన ముళ్ల కిశోర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ముళ్ల కిశోర్‌కు కొణిజర్ల సమీపంలోని బస్వాపురం, లింగగూడెం, అమ్మపాలెం రెవెన్యూ పరిధిలో 180 ఎకరాల భూమి ఉంది. అందులో కొంత భూమిని గ్రీన్‌ల్యాండ్ భవన నిర్మాణాలు, డెవలప్‌మెంట్ కోసం పొటిశెట్టి గిరి అనే వ్యక్తికి 2015లో భూమిని అప్పగించారు. అప్పటి నుంచి మార్కెటింగ్ కోసం పొటిశెట్టి గిరి తమ భూమిలోని కార్యాలయాన్ని కొంత మేర ఉపయోగించుకుంటున్నారు. ఆదివారం తమ కార్యాలయానికి మా భాగస్వాములైన మరో ఇద్దరు వెళ్లి కార్యాలయంలో కుర్చొనగా ఇండోఖతర్ సిబ్బంది యాకుబ్‌రెడ్డి, మురళీ, మరికొంతమంది వ్యక్తులు తమపై కార్యాలయం నుంచి బయటకు వెళ్లాలని, తమ ఎండీ పోలిశెట్టి గిరి ఆదేశాల ప్రకారం మమ్మల్ని బయటకు వెళ్లాలని, లేకుంటే చంపుతామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కూసుమంచి(నేలకొండపల్లి), డిసెంబర్ 29: నేలకొండపల్లిలోని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ పొన్నగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో 250 మందికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అవుతాయిని సిఫార్సు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తెల్లగొర్ల లింగస్వామి, కోశాధికారి దండా వీరబాబు, క్యాంపు చైర్మన్ గెల్లా జగన్‌మోహన్‌రావు, వైస్ చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ శ్యాం బాబు, రవిచంద్ర, వరలక్ష్మీ, మాజీ చైర్మన్ నెల్లూరి వీరబాబు, కనపర్తి కోటేశ్వరరావు, యలమద్ది లెనిన్, కొర్లకుంట నాగేశ్వరరావు, ఈసీ సభ్యులు వెంకటరమణ గుప్త, దుర్గారావు, రామారావు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

1984-85 నాటి టెన్త్ క్లాస్ విద్యార్థులు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 29: మండలంలోని కొక్కిరేణి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1984-85లో పాఠశాలలో టెన్త్ క్లాస్ చదివిన విద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. 30 యేళ్ల క్రితం కలిసి చదువుకొని వివిధ ప్రాంతాల్లో, వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా కలుసుకొని ఆ సంఘటనలు, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బెల్లం వేణు, మధు, రామయ్య, భాస్కర్, పూర్ణచందర్‌రావు, జాన్‌మియా, శారద, సీత, కృష్ణకుమారి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్‌లో చదరంగం పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న పార్వతీరెడ్డి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 29: మండలంలోని హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్‌లో ఆదివారం చదరంగం పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ ఆర్ పార్వతిరెడ్డి పోటీలను ప్రారంభించారు. మొత్తం 250మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. చెస్ శిక్షకులు సుబ్బారావు, అడ్మిన్ వీ సరస్వతి, హెచ్ఎం మల్లం ప్రీతి, హుస్సేన్, లావణ్య, అమర్, రహీం, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యతకు ఐకాన్‌గా వర్తక సంఘం'

మాట్లాడుతున్న చిన్ని కృష్ణారావు

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 29: నగరంలోని వ్యాపారుల ఐక్యతకు ఐకాన్(చిహ్నం)గా వర్తక సంఘం (చాంబర్ ఆఫ్ కామర్స్) నిలుస్తున్నదని అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు అన్నారు. నగరంలోని వర్తక సంఘం కార్యాలయంలో సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. 19 శాఖలతో సంఘం విస్తరించిందని అన్నారు. గౌరవాధ్యక్షుడు మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, కోశాధికారి తల్లాడ రమేష్, ఉపాధ్యక్షుడు సోమ నర్సింహారావు, సహాయ కార్యదర్శి కృష్ణయ్య, సెంట్రల్ ఈసీ సభ్యులు వేణుగోపాల్‌రావు, పాయల నాగేశ్వరరావు, శేషగిరిరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 29: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ, శ్రీరాములు, మల్లికార్జునరావు ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్యాణం నాగేశ్వరరావు, గోపీచంద్, నాయకులు ఝాన్సీ, మాధవరావు, సీత, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 29: ఖమ్మం పటేల్ స్టేడియంలో ఈనెల 31 నుంచి సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో టోర్నీలో పాల్గొనే జట్లు సోమవారం ఉదయం 11 గంటల వరకు స్టేడియం వద్దకు చేరుకుని వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మరుసటి రోజు ఉదయమే పోటీలు ప్రారంభం అవుతాయని అన్నారు. అలసత్వం ప్రదర్శించ వద్దని సూచించారు.

ముగియనున్న ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు

కూసుమంచి, డిసెంబర్ 29: ఓపెన్ స్కూల్ ఇంటర్, టెన్త్ విద్యార్థులకు చివరిసారిగా ఇచ్చిన అవకాశం నేటితో ముగియనున్నదని, దీనిని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అడ్మిషన్ల కోసం కూసుమంచి హైస్కూల్‌కు రావాలని, ఆధార్, టీసీ, పాస్ ఫొటో, ఇంటర్ వారికి వాటితోపాటు టెన్త్ మెమో తీసుకొని రావాలని కోరారు.

మందు బాబుకు జైలు

ఖమ్మం లీగల్/మామిళ్లగూడెం, డిసెంబర్ 29: ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు ఖమ్మం స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మూడు రోజుల శిక్ష విధించారు. మద్యం మత్తులో పట్టుబడిన మరికొందరికి జరిమానా విధించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మధిర రూరల్, డిసెంబర